**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం :

విజయవాడ,
**తేది: 7 అక్టోబర్, 2017.**

## బిజెపి, ఆర్ఎస్ఎస్ ఉన్మాద చర్యలను ఖండించండి

ఈరోజు విశాఖపట్నంలోని సిపిఐ(యం) జిల్లా కార్యాలయంపై బిజెపి, ఆర్ఎస్ఎస్ మూకలు దాడికి యత్నించడాన్ని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది. కేరళ ముఖ్యమంత్రి పినరయ్ విజయన్ ఫ్లెక్సీకి చెప్పుల దండలు వేసి దాడికి పూనుకోవడం అత్యంత గర్హనీయం. ఈ చర్యలను ఏకోన్ముఖంగా ఖండించాలని ప్రజలు, ప్రజాతంత్ర వాదులకు సిపిఐ(యం) విజ్ఞప్తి చేస్తున్నది.

కేరళలో సిపిఐ(యం)పై నిందా ప్రచారంలో భాగంగా బిజెపి దేశవ్యాప్తంగా సిపిఐ(యం) కార్యాలయాల ఎదుట ప్రదర్శనలకు పిలుపివ్వడం పూర్తిగా అప్రజాస్వామికం. దేశంలో అధికారంలో ఉన్న ఏ పార్టీ 70 సంవత్సరాలుగా ఇలాంటి పిలుపు ఇవ్వలేదు. విధాన పరంగా విబేధాలుంటే సభలూ, సమావేశాలు జరిపి ప్రజలకు వివరించవచ్చు. కానీ కార్యాలయాలపై దాడి నేరపూరితం.

బిజెపి, ఆరెస్సెస్ మతోన్మాద విధానాలకు వామపక్షాలు అడ్డుగా నిలుస్తున్నాయన్న అక్కసుతోనే బిజెపి ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నది. ఇటీవల కాలంలో ప్రొఫెసర్ కల్బుర్గి, నరేంద్ర దబోల్కర్, గోవింద్ పన్సారే, గౌరీ లంకేష్ లాంటి వారిని హత్య చేసిన ఈ మూకలు గోబెల్స్ ప్రచారంతో అబద్ధాలను వాస్తవాలుగా చిత్రించడం కోసం యత్నిస్తున్నారు. అందులో భాగంగానే సిపిఐ(యం) కార్యాలయాల వద్ద ప్రదర్శనల పేరుతో దాడులకు యత్నిస్తున్నారు. ఈ అప్రజాస్వామిక చర్యలను, దౌర్జన్యాలను ప్రజాతంత్రవాదులంతా ఖండించాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

(signature)

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి